నవరసకన్నడ - ఆది

నవరసములదీ - నళినాక్షి
జవగట్టి నీకు - జవిసేసీనే

శృంగార రసము - చెలియ ముఖమ్మున
సంగతి వీరర - సముగోళ్ళ
రంగగు కరుణా - రసము పెదవులను
అంగపు కుచముల - అద్భుత రసము

చెలి హాస్యరసము - సెలవుల నిండి
పలుచని నడుమున - భయరసము
కలికి వాడి - కన్నుల భీభత్సరసము
అలవగు జంకెనల - నదె రౌద్రంబు

నతి రతి మరపుల - శాంతరసంబదె
అతి మోహము పది - యవ రసము
హితవుగ శ్రీ వేంక - టేశ గూడితిని
సతమై యీమెకు - సంతోషరసము

నవరసాల నిత్య నవరసామృతవర్షిణి సంకీర్తనమిది. రసబ్రహ్మస్వరూప అలమేలు మంగ. నవరసములూ ఆమె శరీర సౌందర్యంలో అంగాలై అమరి ఉన్నవి

ఈ నవరస వర్ణనకు సౌందర్యలహరిలో శంకరులు చేశారు. సౌందర్యలహరిలో 51 వ శ్లోకం గమనించండి.

శివే శృంగారార్ద్రా తదితరజనే కుత్సనపరా
సరోషా గంగాయాం, గిరిశ చరితే (నయనే) విస్మయవతీ
హరాహిభ్యో భీతా సరసిరుహ సౌభాగ్య జననీ
సఖీషుస్మేరాతే మయి జనని దృష్టిస్స కరుణా.

ఈ శ్లోకంలో భరత మత ప్రకారం నిర్వికారం అయినందున శాంతరసం చెప్పబడ లేదు. అమ్మా - నీ చూపు శివునియెడ శృంగారరసమై, అన్య పురుషులయెడ భీభత్సమై,

గంగపట్ల వీరరసమై, శివుని చరితలవల్ల ఆశ్చర్య రసయుతమై, హరుని మేన పాములవ
ల్ల జనించిన భయరసమై, ఎఱ్ఱని తామరల రక్తిమచేత రౌద్రమై, నీ చెలిక త్తెలయెడ
స్మితహాస్యరసమై, నాపై కరుణారసమై అలరుతున్నది అని తాత్పర్యం. శంకరాచార్యులే
అన్నమాచార్యులన్న వాదానికి ఇది ఒక బలమైన సాక్ష్యాధారం. అన్నమయ్య పల్కుతున్నారు
- ఈ నళినాక్షి అలమేల్మంగ నవరసాకార - శంకరులు అమ్మవారి చూపుపై ఈ రసము
లను రాశివోయగా, అన్నమయ్య అలమేల్మంగ రూపునే నవరసాలరాశిని చేశారు - నవ
రసాలు ఈమెలో మూర్తీభవించి వేంకటపతీ నీకు చవులూరిస్తున్నవయ్యా. ఈమె
ముఖంలో శృంగారరసము, ఈమె వాడి గోళ్ళలో వీరం, అధరామృతంలో కరుణారసం,
వర్ణన కలవిగాని అలమేల్మంగ చను గుబ్బలలో అద్భుతరసం, ఆమె సెలవి నవ్వులలో హా
స్యం, సన్నని ఆమె నడుమున భయానకం (స్తన జఘన భారం వల్ల భయం అని ధ్వని)
ఆమె అసహనపు కంటి చూపులలో భీభత్సరసం, ముడిచిన ఆమె భ్రుకుటిలో రౌద్రం , ర
తి మరపుల శాంతం శ్రీవేంకటేశునిపై గల అత్యంత మోహమనే దశమ రసం కూడా ఈ
మెలో సాకారములైనాయి శ్రీవేంకటేశాః ఆమెకు ప్రీతిగా నీవిప్పుడు కలసినవాడవు. ఆమె
కు సంతోషము శాశ్వతంగా కలిగినది. ఈ నవరసాకార నీ సరసాలలో రసాకారమైనది.
ఆ రసమే నీవు. నీవే బ్రహ్మావు. రసమే బ్రహ్మా రసోవైసః అని రసోపాసన కావించారు సంకీ
ర్తనాచార్యులు.